# INSTITUTION BEST PRACTICE

# LUNCH AND STUDY




MID DAY MEALS INAGURATION BY HON'BLE MLA - SATHUPALLY




జె.వి.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల-సత్తుపల్లి
సత్తుపల్లి గౌరవ శాసనసభ్యులు శ్రీ॥ సండ్ర వెంకటవీరయ్య గారిచే


జె.వి.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల-సత్తుపల్లి
సత్తుపల్లి గౌరవ శాసనసభ్యులు శ్రీ॥ సండ్ర వెంకటవీరయ్య గారిచే


జె.వి.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల-సత్తుపల్లి
సత్తుపల్లి గౌరవ శాసనసభ్యులు శ్రీ॥ సండ్ర వెంకటవీరయ్య గారిచే



బాలికల వసతిగృహం ఇదే



# డిగ్రీ విద్యార్థులకూ మధ్యాహ్న భోజనం

- విద్యార్థినులకు ఉచిత వసతి సౌకర్యం
- ప్రముఖులను అందించిన ప్రభుత్వ విద్యాలయం
- ఇదీ జేవీఆర్ డిగ్రీ కళాశాల ప్రత్యేకత

**అంగన్‌వాడీ, ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల విద్యార్థులకే మధ్యాహ్న భోజన సౌకర్యం ఉంటుందని అందరూ అనుకుంటారు. కానీ డిగ్రీ విద్యార్థులకూ ఉచితంగా మధ్యాహ్న భోజనం పెడుతున్న విషయం మీకు తెలుసా? అంతేనా.. అమ్మాయిలకు ఉచిత వసతి ఏర్పాట్లు కూడా ఉన్నాయి. ఆ వివరాలు తెలుసుకోవాలంటే సత్తుపల్లిలోని జేవీఆర్ కళాశాలకు వెళ్లాల్సిందే!**

న్యూస్‌టుడే - సత్తుపల్లి

సత్తుపల్లి నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించడం ద్వారా ముఖ్యమంత్రి అయిన జలగం వెంగళరావుచే 1976లో ఇక్కడ స్థాపించిన జేవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రస్తుతం అన్ని వసతులతో విద్యార్థులకు ప్రయోజనకరంగా మారింది. గత విద్యాసంవత్సరం నుంచి విద్యార్థులందరికీ ఉచిత మధ్యాహ్న భోజనం, విద్యార్థినులకు ఉచిత హాస్టల్ సౌకర్యం కల్పించారు. దూరప్రాంత విద్యార్థినులు ఇక్కడే ఉండి చదువుకోవచ్చు. యూజీసీ సహకారంతో ఈ ఏర్పాట్లు చేశారు. తెలుగు రాష్ట్రాల్లో ఇలాంటి సౌకర్యాలున్న తొలి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇదే. ఇందుకోసం ఇక్కడి పూర్వ విద్యార్థులు కూడా చేయూతనిస్తున్నారు. ఎంతోమంది విద్యార్థులను కలెక్టర్లు, మంత్రులు, పారిశ్రామికవేత్తలు, న్యాయమూర్తులు, ఉన్నతాధికారులుగా తీర్చిదిద్దిన ఈ కళాశాల ప్రైవేట్‌కు దీటుగా వసతులు కలిగి ఉండటంతోపాటు ఉత్తమ ఫలితాలనూ సాధిస్తోంది. ఇదే కళాశాలలో డిగ్రీ చదివిన డా. నరసింహారావు ప్రస్తుతం ఇక్కడే ప్రిన్సిపల్‌గా పనిచేస్తున్నారు.

## అభినందనల వెల్లువ

ఈనెల 18న కమిషనర్ ఆఫ్ కాలేజియేట్ ఎడ్యుకేషన్ ఆఫీసు ప్రీ నాక్ తనిఖీ బృందం ఈ కళాశాలను సందర్శించింది. ఇక్కడ వసతులు, పనితీరు, ప్రగతిని పరిశీలించి సంతృప్తి చెందింది. 15 కేవీ సౌరవిద్యుత్తు సౌకర్యం కలిగిన ఏకైక కళాశాల కూడా ఉభయ రాష్ట్రాల్లో ఇదే. ఒకవైపు సౌర విద్యుత్తు వినియోగించుకుంటూ మిగిలిన విద్యుత్తును ప్రభుత్వానికి విక్రయించడం ద్వారా కళాశాల ఆదాయాన్ని సమకూర్చుకోవడాన్ని అభినందించింది. మధ్యాహ్న భోజనం అమలు తీరునూ ప్రశంసించింది. 2009 నుంచి రసాయన శాస్త్రం విభాగంలో పీజీ కోర్సు (సెల్ఫ్ ఫైనాన్స్) స్థాపించారు. అప్పటి నుంచి యూనివర్సిటీ స్థాయిలో మూడేళ్లుగా ర్యాంకులు కూడా వస్తున్నాయి.

## సాధించిన విజయాలెన్నో..

- ★ జనవరి 26న దిల్లీలో జరిగిన గణతంత్ర వేడుకల్లో ఇక్కడి ఎన్‌సీసీ విద్యార్థులు అనీల్‌కుమార్, నాగేంద్రబాబు ప్రతిభ కనబరిచారు.
- ★ జాతీయ స్థాయిలో నిర్వహించిన యువజన క్రికెట్‌లో కళాశాల విద్యార్థి చంద్రమోహన్ రూ.11 వేల నగదు బహుమతి సాధించాడు.
- ★ గత ఏడాది తానా, యువజన సాంస్కృతిక కార్యక్రమాల్లో ఈ కళాశాల బృందం జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించింది.

## ఫలితాల్లోనూ ముందంజే

- ★ ఇక్కడి విద్యార్థులు రాంపండు, పంకజ్ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ నిర్వహించిన ఎంఏ హిస్టరీ ప్రవేశ పరీక్షలో వరుసగా 4, 5 ర్యాంకులు సాధించారు.
- ★ ఇటీవల కాకతీయ యూనివర్సిటీ ప్రకటించిన డిగ్రీ ఫలితాల్లో హిందీ, గణితంలో 94 శాతం, తెలుగులో 90, అర్థశాస్త్రంలో 89, కామర్స్‌లో 88 శాతం ఫలితాలు సాధించారు.

## ఎన్నో వసతులు

- ★ బస్టాండ్‌కు సమీపంలో ఉన్న ఈ కళాశాలలో క్రీడా ప్రాంగణం, జిమ్ వంటి సదుపాయాలున్నాయి.
- ★ 50 కంప్యూటర్లతో కూడిన ల్యాబ్, ఈ-కామర్స్, ఈ-క్లాస్ రూమ్, రూ.20 లక్షల పుస్తకాల లైబ్రరీ ఉంది. ఆధునిక పరికరాలతో కూడిన ప్రయోగశాలలు అందుబాటులో ఉన్నాయి.

వసతులు సద్వినియోగం చేసుకోండి

నెట్, సెట్, ఎంఫిల్, పీహెచ్‌డీ అర్హతలు గల నిష్ణాతులు ఇక్కడ ఉన్నారు. వారిలో చాలామంది ఇక్కడ చదివి ఇక్కడే పనిచేస్తున్న అధ్యాపకులున్నారు. బీఏలో హెచ్‌ఈపీ, హెచ్‌ఈపీఎస్, హెచ్‌ఈసీఎస్, బీకాంలో జనరల్, కంప్యూటర్స్, బీఎస్సీలో ఎంపీసీ, ఎంపీసీఎస్, ఎంసీసీఎస్, బీజడ్‌సీ కోర్సులున్నాయి. కాకతీయ వర్సిటీ పరిధిలో దూరవిద్య ద్వారా డిగ్రీ చదివేందుకు ఎస్‌డీఎల్‌సీ కేంద్రం కూడా ఉంది.



ఉద్యోగ నియామకాలకు సంబంధించిన పోటీ పరీక్షలకు శిక్షణ ఇచ్చేందుకు జేకేసీ సదుపాయం ఉంది. విద్యకు సంబంధించిన కార్యక్రమాలపై అవగాహన కల్పించేందుకు మన టీవీ సదుపాయం కల్పించాం.

- డా.నరసింహారావు, ప్రిన్సిపల్



సౌర విద్యుత్తును సౌకర్యాన్ని పరిశీలిస్తున్న సీసీఈ ప్రీ నాక్ బృందం



విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వడ్డిస్తున్న అధ్యాపకుడు

EENADU 25-4-2015

# INSTITUTION BEST PRACTICE

# MEDITATION



MEDITATION – STUDENTS SESSION

## SESSION AT GIRLS HOSTEL

**STUDENTS AND STAFF AT SESSION**



- STAFF & STUDENTS SESSION.

S


GPS Map Camera
Sathupally, Telangana, India
6R6F+VJ8, Sathupally, Telangana 507303, India
Lat 17.211878°
Long 80.824366°
22/11/21 09:17 AM
Google


GPS Map Camera
Google
Sathupally, Telangana, India
SH 42, Sathupally, Telangana 507303, India
Lat 17.211844°
Long 80.824376°
22/11/21 09:16 AM

# SHRI RAM CHANDRA MISSION

**MASJID ROAD, SATHUPALLY, KHAMMAM DIST.**
**Contact No.: 9885485813, 7386756555**

**Head office:** KANHA, SHANTI VANAM, HYDERABAD, T.S.

Dt. 18-01-2022

This is to certify that volunteers of Shri Ram Chandra Mission are associated with J.V.R.Government College, Sathupally for regular classes on "MEDITATION" to students and staff, Hence certified.

M. [signature]
SHRI RAM CHANDRA MISSION
MEDITATION CENTRE
SATHUPA...